## గొప్పవారితో గుసగుసలు

# మాదయ్యగారి మల్లన: అయ్యలరాజు రామభద్రుడు

కీ॥ శే॥ శ్రీ వారణాసి శ్రీనివాసరావు

[హంపీకి ఉత్తరంగా నున్న ఆనెగొందిలో తుంగభద్రనుంచి తీసిన కాల్వగట్టున కూర్చునున్న నన్ను సమీపిస్తారు. నేను నమస్కరించగా నేనున్న యిసుకతిన్నెమీద నాసీనులౌతారు పై యిద్దరు. వారిలో—]

మల్లన: ఏం నాయనా మమ్మావాహనించావ్? మేమా ముగ్గురితో కవితాచర్చ చేస్తూ ఫలానిమనిషి ప్రవరచెప్పి మంత్రోక్తంగా పిలుస్తున్నాడు, వెళ్ళివస్తామంటే "తక్షణం వెళ్ళండి, వెళ్ళి వారి మనోవేదన దీర్చిరం"డని తొందరించి పంపితే వచ్చాం. ఏంగావాలి నాయనా.

నే: ఆ ముగ్గురితో నన్నారు, వాండు వెళ్ళమని తొందరించారన్నారు, ఎవరండీవారని అడగొచ్చునా?

మ: నీవడక్కపోయినా మేమే చెప్పేవాండ్లం. నీవు స్వప్నప్రపంచాని యేదో కావ్యం రాసావట: అప్పట్నుంచీ వారు నీపేరెత్తినప్పుడల్లా కన్నీరు గారుస్తూ "మన లోకంలో మేమంటే ప్రాణాలొదల్డానికి సిద్ధంగా వున్న వారు వారే" నంటూ వుంటారు. వారెవరో నీకు తెలీదు నాయనా!

నే: (కంటతడి) తెలిసింది! మా అమ్మలకు నేనంటే యింకా ప్రేమే నన్నమాట.

రా: నాయనా, నీసంగతంతా వారు చెప్పారు మాకు. నిన్ను ప్రేమించని వారుంటారా అనిపించింది మా యిద్దరికీ నీ చరిత్రనంతా విన్న తర్వాత!

నే: అదంతా వారి ప్రేమ ఫలం; తమ ఆశీర్వాద ఫలం. వారికీ తమకూ ఎట్లా పరిచయమైంది.

రా: అదొక ఘోష! చెప్తావిను. ఆంధ్ర కవులంటే అప్సరసల కసహ్యం. ఆకారణంచేత రంభ అండగ్నీ కూర్చుకుని రోజూ స్వర్గంలో మావాళ్ళొచ్చినంత ద్రగోళం చేయించేది. స్వర్గానికొచ్చినా యీ గోలేమిటాని ఒక దినం మేమంతా దేవేంద్రుడికి విన్నవించాం. వారు చిరునవ్వునవ్వి "వారు స్వతంత్రులు. మేము వారి నాజ్ఞ పెట్టలేం. మీరా వాడను విడిచి బృహస్పతి వీథిలో నుండండి. అక్కడికి వాండ్లు రావడానికి ఝడుస్తారు." అని సెలవిచ్చారు. బృహస్పతి వీథి మన్మథపురం ప్రక్కది. ఆ ముగ్గురూ ఆంధ్రకవులొచ్చారని విని ఒకనాడు చూడొచ్చి తిన్నయగారితో ముచ్చటిస్తూ "స్వామీ మా కాంధ్ర కవులంటే దేవతాసముల అభిప్రాయం. రాకపోకల కనుజ్ఞ నీయండి", అంటే వారు "అవశ్యంగా" నన్నారు. నాట్నుంచీ వారికీ మాకూ పరిచయం.

నే: చిత్తం. వాండ్లు మావాండ్లేనాండి?

మ: ఔను. మీ వాండ్లే: ఒక బ్రాహ్మణి, ఇద్దరు రాజకాంతలు.

నే: (దుఃఖాన్నాపుకుంటూ) బాగున్నారాండి?

మ: ఊరకో నాయనా, బాగున్నారు: వారిలో బ్రాహ్మణి "అయ్యా నారు మా వారే: వారికి దాపరిక మేమాత్రం లేదు. వా రేదడిగినా దాచుకోకుండా చెప్పిరాండి. మిమ్మల్నిప్పుడు రమ్మంది యేదేదో అడగడానికే. మేం సుఖంగా ఉన్నామని చెప్పండి" అన్నారు.

నే: రాజకాంత లేమీ చెప్పవ న్లేదండీ!

రా: ఏదీ, నీకెట్లైనా చెప్పనిస్తేనా! ఆమె ఆపడంతోటే వాండ్లిద్దరు "అయ్యా! మేమిట్లున్నామని చెప్పండి. స్వప్న ప్రపంచంలో మేం జెప్పిన పరిచయమేమీ భీం పోకుండా పరస్పరం జరుగుతూండనండి. వారీమధ్యేదో మారారట! ఆ మార్పు చెడకుండా బట్టమనండి" అన్నారు. నీకేం గావాలి నాయనా?

నే: కృతజ్ఞుణ్ణి. అయ్యా, తమరు కృష్ణరాయల వారి ఆస్థానంలో కవీశ్వరులేనా?

మ: } అంటారు మమ్మల్ని.
రా: }

నే: రాజశేఖరచరిత్ర, రామాభ్యుదయం తమరు వ్రాసినవేనా?

మ: ఆఁ—

నే: రాయలవారి కంకిత మీలేదేం?

మ: రా: అప్పుడు మేం చాలా చిన్నవాండ్లం. సుమారు పందొమ్మిదేండ్లవాండ్లం.

నే: అట్లాగాండి! అయితే తమకా సభల్లో జరిగిందంతా తెలుసనుకుంటా?

మ: ఆఁ దేనికీ ఉపోద్ఘాతం?

నే: ఏంలా, 'ఆంధ్రకవితా పితామహ' బిరుదిచ్చినాడు మీ రక్కడున్నారా?

మ: నేనున్నా, అప్పటికింకా రామభద్రుడ్రాలా.

నే: అందరు ఏకగ్రీవంగా నిచ్చారా?

మ: ఏకగ్రీవంగా లేమిటోయ్, మీ కాలపు చాదస్తం! అది ప్రభువన్నకాలం. సభ కందర మెళ్లాం. కవిత్వ పెట్టాలండాలి చెప్పమన్నారు. మీరంతా విన్న నియమాల్లో అంతా ఊరుకుంటే అయ్యనగారు చెప్పారు. నీవరకు రాయలవారు లేచి వారి కాలికి గండపెండారం తొడగబోతే అందరుని వారే తొడుక్కున్నారు.

నే: వారూ వారంటారు పెద్దనగారంటే—

మ: వారిదగ్గర శాస్త్ర మభ్యసించడానికే మేమిద్దరం విజయనగరం చేరాం.

రా: వారికి మామీద దయుండబట్టి మమ్మల్నాస్థానంలో జేర్చారు.

నే: (రామభద్రుడితో) భట్టుమూర్తి తమ పద్యం గొన్నాడన్న కథ నిజమేనాండీ?

రా: ఏమీలేని అబద్ధమింకా సృష్టిలో పుట్టలా. నిజమే.

నే: ఆకథేమిటండీ?

రా: ఏమీ లేదు. సంక్రాంతిపండగింకా యిరవైరోజు లుండగా నేను విజయనగరం చేరబోయినా. ఆ ప్రదేశం మన్య ప్రదేశం, విపరీతపు చలి; పగలు రెండు ఝాముల గ్గూడా నెగళ్లేసుకూర్చుంటారా ప్రక్కల. ఆ రోజు దయం ఝాంపొద్దువేళ నా యిరవైటి అరణ్యంలో నొక నెగడుదగ్గరజేరి కూర్చుని చలి కాచుకుంటున్నా. కొంతసేపటికక్కడికొక్క మనిషి, సుమారు నా యీడువాడొచ్చి కూర్చున్నాడు. అక్కడివాండ్లతో ప్రసంగిస్తున్న నా మాటలు కొంత విని నమస్కరిస్తూ అయ్యా, తమరు బ్రాహ్మలనుకుంటా నన్నాడు. అనకోవడమేం కర్మం నమస్కరిస్తూనన్నా నేను. మీ ధోరణి చూస్తే కవుల గూడా ననుకుంటానన్నాడు దానికి. కవిత్వం జెప్పలేక పోయినా కవుల్లాగ మాట్లాడేవాండ్లుంటారన్నా. అవునేండి, నేను పనుండడగా నన్నాడుకి దాని. ఏమిటది అన్నా. అయ్యా, నేనొగ్రంథం రాద్దామని సంకల్పించా. దాన్లో నాయికముక్కును తుమ్మెదలు అని కొంచెమాలోచిస్తూంటే— ఊఁ, చెప్పు. చవిచూచే సంపెంగలాగుందనాలని కాదూ నీ ఊహ? ప్రేంకణమాలిక లేనైనా యన్నా. అది వినగానే, ఆహాహా యని మళ్ళీ మళ్ళీ నమస్కరించి కొంతిసేపైం తర్వాత స్వామీ శ్రీ కరమన్న కర్ణించరూ అని అడిగాడు. కొంచెమాలోచించి—

"మోహాప్రదేశత మొమ్మె తిమూలైన
కను దమ్ములహిమాంబులను పరాదు;
క్రమకిందు తారకా గమకిస్నకు చకోక
ముల జంద్రనామంబు దలపరాదు;
శీర్యదాశక్షంతి శిధిలతా సంతాంత
మసియాడ కివసల్లి సురాదు
పటుతాపఘటపాక ప హీనతనుహేమ
మింకపల్లి ఫుటా క్విడగరదు;
"లలనకందోలికీలాకలాప
సంతతాకిధ స్పృశయపాత్రాంతరాళి
పూరితస్నేహపూరంబు పొంగిపొరల
జల్లని పసరసలిలంబు జల్లరాదు."

అనిచెప్పా. దాన్ని విని ఆశ్చర్యపోయి యేం వచ్చారని కనుక్కుని వెంట బెట్టుకెళ్ళి అప్పుడే సభజేచి వెళ్తున్న రాయల దర్శనం చేయించి ఆనాటికి భోజనసదుపాయ మమర్చి తాంబూలంలో నూటపదార్లు పెట్టిచ్చి, వెంట బెట్టుకెళ్ళి పెద్దనగారి కొప్పగించాడు. మంచివాడు పాపం!

నే: అతనికి బ్రహ్మద్వేష ముందని మా కాలం వాండ్లంతా అనుకుంటారే!

మ: ఛీ ఛీ! ఈ జాడ్యం మీకాలంది గాని మా కాలందికాదోయ్! మాకు మెచ్చులో వర్ణభేదాల్లేవోయ్! మాలాడైనా గుణవంతుడైతే కీర్తనీయుడే మాకు.

నే: ఐతే ఆ వదంతెందుకొచ్చిందీ?

రా: అతడు రాయల వారి ప్రాపక ముందిగదాని చిన్నతనం చేత కొంచెం నెత్రెగే వాడు. ఆకేగుణ్ణు అతనీడు బ్రాహ్మణకవు లప్పుడప్పుడణుస్తుండేవాండ్లు. అందుకని వచ్చిందా వాదు.

నే: చిత్తం. తమరంతా సమకాలికులు కాబట్టి, తమరూ కవులు కాబట్టి అడుగుతున్నా— మనువసు చరిత్రల తారతమ్యం క్లుప్తంగా సెలవియ్యండి.

మ: నీవు విషమప్రశ్న వేయడంలో మేటివిలాగున్నావ్! ఇట్లాగే సందర్భానుసారంగా మీతాతావార్నంతా ప్రశ్నించావట, వారనుకుంటుంటే విన్నాం. ఇప్పుడు నీ వడిగినదానికేం సమాధానమియ్యను? ఇచ్చేముందొక మాటడుగుతా, చెప్పు. అసలీ తారతమ్యనిర్ణయజాడ్యమెక్కడిది? దేశీయంగాదే?

నే: తమరట్లా సెలవిస్తే యెట్లా: దేశీయంగానివన్నీ త్యాజ్యాలంటారా! మన కవులు మన వాఙ్మయంలో నెన్ని క్రొత్తలను, మహావిషయాల్ని దేశీయాలు కాని వాటి నిముడ్చలేదు?

మ: ఇమిడ్చారులే. అయితే యీ తారతమ్య నిర్ణయం ఒక మహావిషయమా?

నే: కాకేమిటండీ? అది మంచిది, యిది మంచిదికాదు అనుకోవడం పురోవృద్ధికి సాధనం కాదూ?

మ: ఆ మంచిచెడుల నిర్ణయంతోనే ఆగుతుందా చెప్పు, కవుల గొప్పతనాన్ని తేల్చడానికి సాగకుండా? ఇద్దరు మహాపురుషుల విషయమెత్తుకుని, అదిట్లా, యిదిట్లా కాబట్టి యీయనెక్కువా, ఆయన తక్కువా అంటే ఆ పురుషుల వన్నెవాసి తరగడమట్లావుంచి, వార్ని గురించి చిల్లరప్రసంగంగా వుండదూ? అందులో కవిత్వ విషయం! అది అనుభవవేద్యమని పెద్దల మతం: అట్లాటి దభిరుచి ననుసరించి వుంటుంది. వాకొకటి రుచిస్తే, నీ కొకటి రుచిస్తుంది. చక్కెరకేళికీ మామిడిపండుకూ తారతమ్యం నిర్ణయించ ప్రయత్నిస్తే యెంతమాత్రం సాగుతుందా యుద్యమం? పులుపు తీపుల్లో భేదం నిర్ణయించాలనుకోవడంకంటే వృథా ప్రయాసుందా?

నే: తమవంటివారితో నాగాదని నే వాదించగలనా?

మ: ప్రకృతం పెద్దన భట్టుమూర్తీ యిద్దరూ గొప్పకవులు, గొప్పపండితులు, వారివారి కాలాల్లో పేరొందినవారు. వారి యెక్కువ తక్కువల నిర్ణయానికి పోవడం పులుసు తీపులమధ్య తీర్పు చెప్పడానికి సాహసించడం.

నే: అట్లాగైతే జ్ఞానాభివృద్ధి యెట్లాగండీ?

మ: జ్ఞానాభివృద్ధమిటి? పులుసంటే యిది, తీపంటే యిది అని తెలుసుకోవడం జ్ఞానమా, వాటి తారతమ్యనిర్ణయం జ్ఞానమా! పులుసు పుల్లగా వుంటుంది, తీపి తియ్యగా వుంటుంది. పులుసుకంటే తీపి బాగుంటుందనడం అభిరుచి నిర్ణయం. ప్రస్తుత విషయం: పెద్దన కవిత్వమిది, భట్టుమూర్తి కవిత్వమిది అని తెలుసుకుని మన కున్న కవిత్వజ్ఞానాన్ని వృద్ధిచేసుకోవచ్చు. రెంటికీ తారతమ్యమిది అని కూడా తెలుసుకోవచ్చు. అదంతా జ్ఞానమే. వారి కవితకంటే వీరి కవిత బాగుంటుందనొద్దు. తారతమ్యం టూకీగా జెప్తావిను. ఇద్దరూ సంకేతకవులే. ఆంధ్రమిద్దర్లో నెవర్నీ వదులుకోదని గమనించుమందు. తర్వాత, పెద్దన వాణి సర్వవిషయాల్లో తనకు సాక్షితనం, పరిపూర్ణతా వుందా లేదా అని చూచుకుంటున్నట్లుంటుంది, భట్టుమూర్తి వాణి సమస్త విషయాల్లో తానందంగా వున్నానా లేదా అని చూచుకుంటున్నట్లుంటుంది. ఇక మీమీ అభిరుచులనుబట్టి యేది బాగుందో యేరుకుని ఆనందించండి. కాని దాన్ననుసరించి వారెక్కువా వీరు తక్కువా అని రాద్ధాంతాల్జెయ్యకండి మీకు పుణ్యముంటుంది.

నే: రామభద్రయ్యగారూ, తమ అభిప్రాయమేమిటి?

రా: మా యిద్దరికీ దీన్లో భేదం లేదు. మాకు పెద్దనగారెంతి అవశ్యులైనా ఆ కారణంచేత భట్టుమూర్తిని నిరసించం.

నే: కొన్ని సందర్భాల్లో మనవాణ్ణి మనం వెనకేసుకురాకుంటే యెట్లాగండీ?

రా: నాయనా, అదంతా మీ కాలం వాండ్లకే చెల్లుతా టయింది. మీ కాలంలో నేమేం జరుగుతూంది మాకు తెలుస్తూనే వుంటుంది. అదంతా రాజకీయవేత్తలు జెప్పాల్సిన విషయాలు; మా కెందుకు కట్టికవులకు. అయినా యీ పిచ్చి మా పట్ల గూడా ప్రసరించింది కాబట్టి యీ మాత్రం చెప్పక తప్పదు. ఆ మధ్య యిద్దరు జంట కవుల కెందుకో వివాద పెరిగింది: ఒకటి వైదీకపు జంట ఒకటి నియోగపు జంట. వాండ్లు వివాదపడడం మొదలెట్టగానే మా కోడి మంచిది మా కోడి మంచిది అని కోళ్ల పందాల్లో వాదులాడే గ్రామ్యుల్లాగా ఆంధ్రంలో కొన్ని సీమల్లో వైదీకులు నియోగులు గంద్రగోళంగా పెనుగులాడి స్వర్గంలో మాకంతా వికారం పుట్టించారు. "పింజగోల కాలా, కవిత్వమేమిటీ వైదీకం నియోగమేమిటీ," అని మేమంతా నొచ్చుకొని తలవంపులై ఆ సందడి సద్దుకున్నదాకా బృహస్పతిగారి మొగం జూడ్డానికి గాని యింద్రసభల కెళ్ళడానికి గాని ఝుకిసిపోయాం.

నే: అట్లాగైతే మీరంతా భట్టుమూర్తిని కూగ్రుడు కూగ్రుడని అపహసించి చెప్పిన పద్యాల్ని, మిమ్మల్నెక్కిరిస్తూ ఆయన చెప్పిన పద్యాల్ని ఏం జెయ్యాలండీ?

రా: ఓహూ, ఎన్నున్నాయేం అవి? దానికి సమాధానమిందాకే చెప్పాగా. అతడు ప్రభువు అండవుండడగానని చెలరేగి జగద్విఖ్యాత కీర్తులనే పరిహసింప మొదలెడ్తే ఆ అవివేకాన్ని గాపడానికేవో కొన్ని బయల్దేరాయ్. అందుకని యిందాకటని కవిత్వాన్నెమైనా నిరసించామా?

నే: చిత్తం. తమిద్దర్లో గొప్ప కవరండీ?

మ: ఇట్లా అడిగే వాడెవ్వడుంది వాడికి, జాగ్రత్తని మావాండ్లంతా హెచ్చరించే పంపారు! అడిగావ్! ఇందాక చెప్పలా మాయిద్దరికీ భేదం లేదని? ఏదో మాకొచ్చిన నాల్గుముక్కల్లో కవిత్వం జెప్పుకుని గౌరవంగా కాలక్షేపం జేసుకున్న వాండ్లంగాని, మేము గొప్పవాండ్లమని గాని, మాలో, నే గొప్ప నీవు కొద్ది, అని వివాదపడ్డవాండ్లంగాని కాము మేం. నిజానికి మేం జేసిన కించిద్భాషాసేవా సముద్రములో బడ్డ రెండు మంచు బొట్ల మాత్రముండదు. మాకట్లనట్లాటి పెద్దపెద్ద విషయాలెందుకు ప్రయోగిస్తావ్ నాయనా, వట్టిశ్రమ!

రా: ఇక వెళ్లివస్తాం.

మ: నీ కెప్పుడైనా మమ్మల్ని చూడాలనిపిస్తే ఆహ్వానించు వస్తాం.

నే: చిత్తం. తమరొక మాటడుగుతా— మొల్లమ్మగారెక్కడుంటారండీ!

మ: ఆ దేమిటా ప్రశ్న? స్వర్గంలోనే వుంది. మాకు రోజూ కనపిస్తూంటుంది. ఆమెతో మాట్లాడాలని వుందా? పిలు, తప్పకొస్తుంది. పిలు పాపం! ఏదో పేరుగా నాంధ్రంలో కవిత్వం జెప్పిన స్త్రీ ఆమెక్కతే.

నే: అందుకనే ఆమెతో కొంచెం సంభాషిస్తామని.

రా: తప్పకుండా,

నే: చిత్తం. ఇద్దరికీ నమస్కారం. మావాండ్లని అడిగానని చెప్పండి. ఒంటరితనం చాలా సంకటంగా వుందన్నానండి. ఈ మధ్య నొకప్పుడొచ్చి నాకు కనిపించి నాతో నెంతో కాలం ముచ్చటించి వెళ్ళారు. మళ్ళీ ఒకసారి కనబడ మన్నానని చెప్పండి. మార్పు మాట నిజమే. అది జారిపోకుండా బట్టాలని దేవి ననుక్షణం ప్రార్థిస్తున్నామని మరీమరీ చెప్పండి.

ఇద్దరు: అవశ్యం. (నిష్క్రమణ)